# తెలుగువారి ప్రాచీన చరిత్ర

సాతవాహనుల నుండి విష్ణుకుండినుల వరకు


ఆంగ్ల మూలం

డా. కె. గోపాలాచారి ఎమ్.ఏ., పిహెచ్.డి.

తెలుగు సేత

కాకాని చక్రపాణి

దుర్గెంపూడి చంద్రశేఖర రెడ్డి

గోవిందరాజు చక్రధర్

జనప వెంకటరాజం



ఎమెస్కో

# విషయసూచిక

ముందుమాట 11

ఆముఖం 12

అధ్యాయం 1 19–22

ఉపోద్ఘాతం

అధ్యాయం 2 – సాతవాహనుల అధికార మూలాలు 23–51

సాతవాహన చరిత్రాధ్యాయనానికి సామగ్రి– పాత సిద్ధాంతం – దానికి వ్యతిరేకంగా శాసన, నాణె, సాహితీ సాక్ష్యం

అధ్యాయం 3 – తొలి సాతవాహనులు 52–71

ప్రారంభ బిందువు – వంశ స్థాపకుడు: సిముకుడు – మొదటి కణ్హుడు– మొదటి సిరి–సాతకణి – సాతకర్ణి: అర్థం – సాతకర్ణి సామ్రాజ్య స్థానం – మొదటి సాతకణి – ఖారవేలుల సమకాలీకరణం? – హకు సిరి – సతిసిరి – స్కందస్తంభి – రెండవ సాతకణి – ఆపీలక– అతడి పరిపాలన: రాజ్య విస్తీర్ణం – హాలుడు– హాలుడు: ఆ పేరుకు అర్థం – అతని పరిపాలనాకాలంలోని సంఘటనలు.

అధ్యాయం 4 – మలి సాతవాహనులు 72–107

అ) గోతమీ పుతసిరి–సాతకణి – i) మాతృనామాంకితులు ii) గోతమీ పుత సిరి–సాతకణి, క్షహరాతులు – సాతవాహనుల భూభాగాలలోకి క్షహరాతుల చొరబాట్లు – భూమకుడు – నహపానుడు iii) గోతమీపుత సాతకణి, నహపాణుల తులనాత్మక కాలక్రమం – గిర్నార్ శాసనపు సాతకర్ణి iv) గోతమీపుత సాతకణిని నాణాలకు చెందిన గోతమీపుత విళివాయకురగా గుర్తించలేం v) గోతమీపుతుని

సామ్రాజ్యం – ఆ) రెండవ పుళుమావి – గోతమీ పుత సిరి–సాతకణి, పుళుమావిల సంయుక్త పాలనను గురించి ఆర్.జి., డి.ఆర్. భండార్కర్‌ల సిద్ధాంతం – అతడి భూభాగాలు ఇ) సివ సిరి సాతకణి ఈ) సివమక సద (సాతకణి) ఉ) మాఢరీ పుత సకసేన సాతకణి ఊ) గోతమీపుత సిరి–యఞ సాతకణి ఋ) వాసిఠీ పుత చద సాతి– ౠ) మూడవ పుళుమావి

అధ్యాయం 5 – సాతవాహన సామ్రాజ్యంలో పాలనాంగం 108–129

రాచరిక వారసత్వం – రాజు – సామంతులు – బిరుదుల స్వభావం: మహాభోజ – మహాభోజి – మహారథులు – మహాసేనాపతులు – పాలనాంగ విభాగాలు, అధికారులు – అనుబంధం అ: అల్లూరు శాసనం

అధ్యాయం 6 – సామాజిక, ఆర్థిక, మతపర పరిస్థితులు 130–170

I. సామాజిక పరిస్థితులు: హిందూ, బౌద్ధ సమాజాలలో విదేశీ అంశాలు – తూర్పు దక్కనులో యవనులు, శకులు – కుటుంబం – స్త్రీలు – విలాసాలు – పేర్లు – ప్రదేశాల పేర్లు – సైనిక ఏర్పాట్లు- II. ఆర్థిక పరిస్థితులు: విదేశీవర్తకం: సముద్రరేవులు: తూర్పురేవులు – పశ్చిమ రేవులు – లోతట్టు భూముల్లో విపణిపట్నాలు: పశ్చిమ దక్కను – తూర్పు దక్కను – వర్తకులు – నాణేలు – వర్తకం – పారిశ్రామిక, వాణిజ్య వ్యవస్థ – భూమి– III. మతం: తూర్పు దక్కనులో బౌద్ధం – పశ్చిమ దక్కను – మత శాఖలు: పశ్చిమ దక్కనులో బౌద్ధశాఖలు – తూర్పుదక్కను – భిక్షువులు, భిక్షుకిలు – బ్రాహ్మణీయ మతం.

అధ్యాయం 7 – ఇక్ష్వాకులు – క్రీ.శ. మూడవ శతాబ్దం 171–204

ఇక్ష్వాకురాజుల పౌరాణిక నామం – వంశపాలనా కాలం – ఇక్ష్వాకుల మూలదేశం – ఇక్ష్వాకుల ఉత్థానం – వంశ స్థాపకుడు – సిరి చాంతమూలుడు అప్రతిహత సంకల్పుడు – అతడి పరిపాలన – అతడి వ్యక్తిత్వం, సోదరీమణులు, రాణులు – నిర్ధారణ – వీరపురిసదత – బలమైన చస్తన వంశం వారితో సంబంధం – ఇతర రాణులు – చుటులతో సంబంధం – అతడి కాలపు బౌద్ధ కట్టడాలు – ఎహువుళ చాంతమూలుడు – అతడి కాలపు బౌద్ధ

కట్టడాలు – ఆ కాలపు బౌద్ధం – సిలోన్–నాగార్జుని కొండ– ప్రసక్త బౌద్ధ సూత్ర గ్రంథాలు – పరిపాలన: పాలనాంగ విభాగాలు – అధికారులు – ఆధికారిక బిరుదాలు: మహాసేనాపతి – మహా తలవర – మహాదండ నాయక – ఇతర నిర్ధారణలు.

అధ్యాయం 8 – బృహత్ఫలాయనులు 205–218

కాలక్రమనిర్ణయం – వంశస్థాపన – జయవర్మ రాజధాని – పాలన వ్యవస్థ

అధ్యాయం 9 – వైంగేయకులు 219–244

విభాగం I : శాలంకాయన–గోత్రమే తప్ప వంశం కాదు – శాలంకాయన జాతినామం కాదు – స్వీకరించిన వంశనామం 'వైంగేయక' – వంశ మూలాలు – దేవవర్మ: ఈ వంశంలో మొదటి రాజు కాదు – కాని హస్తివర్మకు ముందువాడు – దేవవర్మ కాలం – అతడి పరిపాలనా కాలపున సంఘటనలు – అతని రాజ్య వైశాల్యం– దేవవర్మ శాసన ప్రాధాన్యం – హస్తివర్మ – మొదటి నందవర్మ: అతని గురించిన ఒక దురభిప్రాయం – కంతేరు శాసనపు నందివర్మ మొదటి నందివర్మ కావచ్చు – రాజ్యవిస్తీర్ణం – చండవర్మ – రెండవ నందివర్మ – స్కందవర్మ – సమకాలిక శక్తులు – విభాగం II: ప్రభుత్వం, మతం, సామాజిక జీవనం, పరిపాలనా విభాగాలు – అధికారులు – అరువు తెచ్చుకున్న పదవులు – చిత్రరథస్వామి ఆరాధన సంప్రదాయం – మతం.

అధ్యాయం 10 – కందరులు 245–262

వంశనామం – కందర: అర్థం – కందరరాజు : కాలం – వంశోత్థానం – రాజ్య విస్తీర్ణం – దామోదర వర్మ: కందర వంశవృక్షంలో అతని స్థానం – కాలం – అత్తివర్మ – అతని శాసనం – అత్తివర్మ స్థానం – మతం, సామాజిక జీవనం – అనుబంధం–బి.

అధ్యాయం 11 – విష్ణు కుండినులు 263–272

విష్ణుకుండిన వంశ వృక్షం

3, 4 అధ్యాయాలకు అదనపు వివరణ 273–280

అధ్యాయం-1

# ఉపోద్ఘాతం

**త**రువాతి పుటలలో ఆంధ్రుల రాజకీయ, సామాజిక, మతపర సౌభాగ్యరేఖను చిత్రించే ప్రయత్నం జరుగుతుంది; వారి గొప్ప ప్రాచీనతను సాహిత్య, శాసన, నాణె సంబంధ సాక్ష్య శకలాలు మనకు తెలియబరుస్తాయి. చర్చించబోయే కాలం చాలా తొలిదినాల నుండి తూర్పు చాళుక్యుల ఆగమనం వరకు సాగుతుంది. రాజకీయంగా, సామాజికంగా, సాంస్కృతికంగా ద్రావిడ ఆంధ్రులు (విశ్వామిత్రుని శాపగ్రస్త సంతానం) అద్భుత విజయాలు పొందారు. ఒకప్పుడు వారి సామ్రాజ్యం పశ్చిమ సముద్రం నుండి తూర్పుసముద్రం వరకు విస్తరించి ఉండేది. ఈ జాతి సంస్కృతీపర విజయాలను అమరావతీ కళ గొప్పగా చాటి చెప్తుంది. వీరి సముద్ర, వలసస్థావర కార్యకలాపాలు అద్భుతగాథలుగా వినుతికెక్కాయి. ఏ ప్రాచీన జాతీ అలా అన్నిశాఖలలోను అద్వితీయ విజయాలను చూరగొన్న దాఖలాలు లేవు.

ఆంధ్రులను ఒక జాతిగా చాల ప్రాచీనప్రజలుగా ఎప్పుడో క్రీ.పూ. ఐదవ శతాబ్దంలోనే ప్రస్తావించటం జరిగింది. వీరు విశ్వామిత్రుని బహిష్కృత సంతానమని ఐతరేయ బ్రాహ్మణం పేర్కొంటుంది; అంటే వారు అనార్యులనే స్పష్టమవుతుంది.[1] జాతక కథలు 'అంధకపురా'న్ని గూర్చీ, ఆంధ్రదేశం గురించీ చెప్తాయి.[2] అశోకుని శాసనాలు పుళిందులతో పాటు ఆంధ్రులను కూడా సరిహద్దులలో నివసించే ప్రజలని చెప్తాయి.[3] సప్తశతకం పుళిందులను గురించి చెప్తుంది.[4] చోళులు, చేరలు, పాండ్యులతో పాటు మహాభారత, రామాయణాలు ఆంధ్రులను కూడ పేర్కొంటాయి.[5] పురాణాలు ఆంధ్ర జాతీయులను గురించి చెప్పాయి.[6] ఉత్తర దిశలో కాంభోజులు, యవనులు, గాంధారులు అనుభవించిన రాజకీయ స్థాయినే వీరూ అనుభవించారు. ఆంధ్రులను గూర్చిన ప్రస్తావనలు వారిని ప్రజలుగా లేక తెగగానే కానీ, ఒక దేశంగా పేర్కొనసట్లు

మనకు కన్పిస్తుంది. వారి దేశాన్ని గూర్చిన ప్రస్తావన మొదటగా శివస్కంద వర్మ (4వ శతాబ్దం) మైదవోలులో కన్పిస్తుంది; అందులో పల్లవరాజ్యం 'అంధాపథ' (ఆంధ్రాపథం) ముఖ్యపట్టణం ధాన్యకటకమని చెప్పటం జరిగింది. కనుక ప్రజల పేరుననే, దేశానికీ పేరు వచ్చినట్లు స్పష్టమవుతుంది; అందుకు సమాంతర దృష్టాంతాలు భారతీయ చరిత్రలో ఎన్నో ఉన్నాయి. సాహిత్యంలో కన్పించే 'ఆంధ్రదేశం' అన్న పేరు కూడా ఈ దిశగానే సాక్ష్యమిస్తుంది. 5, 6 శతాబ్దులలో, పల్లవ రాజ్యాన్ని వైంగేయకులు జయించారు; అప్పటినుండి అది 'వేంగోరాష్ట్ర'మయింది.[7] వైంగేయకుల కాలంలోనే ఆంధ్ర దేశానికి 'వేంగి దేశం' లేక 'వేంగినాడు', లేక 'వేంగి మండలం' అన్న పేరు వచ్చి ఉండవచ్చును; తూర్పుచాళుక్యుల కాలంలో ఆంధ్రదేశాన్ని సామాన్యంగా ఈ పేర్లతోనే పిలవటం జరిగింది. ఆంధ్రులను 'వడుగర్' (తమిళం) అనీ, వారి దేశాన్ని 'వడుగవళి' (ఉత్తరపు వారు, ఉత్తరపు వారి దేశం) అనీ పిల్చేవారు. అయితే, ఈ మార్పులన్నీ జరుగుతున్న కాలంలో కూడ 'ఆంధ్ర'మన్న పేరు కొనసాగింది. కందరుని మనుమడి చేజెర్ల శాసనంలో ఆంధ్రులను గూర్చి ప్రస్తావించటం జరిగింది. మౌఖరీ రాజులు ఈశ్వరవర్మ, ఈశానవర్మల శాసనాలు 'ఆంధ్రాధిపతి'ని గురించి ప్రస్తావిస్తాయి.[8] వాకాటకరాజు హరిసేనుడు కళింగ, ఆంధ్ర దేశాలను జయించినట్లు ఒక శాసనం చెప్తుంది.[9] 14వ శతాబ్దపు ఒక శాసనం 'ఆంధ్ర దేశా'న్ని గురించి చెప్తుంది.

ఇవాల్టి రోజున ఆంధ్ర దేశం ఒక భాషాపర, సాంస్కృతిక అంగం. చాలా ప్రాచీనకాలం నుండి కూడ ఆంధ్రులు జాతిపరంగా, సాంస్కృతిక పరంగా ఒక విభాగంగా ఉండేవారని గుర్తుంచుకోవాల్సి ఉంటుంది. ఆంధ్రులు ప్రత్యేకజాతి అని మెగస్తనీసు చెప్పాడు.[10] బర్నెల్ (Burnell) చెప్పినట్లు, భట్టిప్రోలు అక్షరాలు, వేంగి వర్ణమాల, తెలుగు–కన్నడ లిపి ఆంధ్రదేశంలో పరిణమించాయి. మనకు కొద్దిగా తెల్సిన మన కాలపు కృష్ణ ప్రాకృతానికున్న ప్రత్యేకతలు, విలక్షణతలు మరోచోట కన్పించవు.[11] ఇవాల్టి రోజున ఆంధ్రులు తెలుగును మాట్లాడతారు, మధ్యయుగాలలో వారి దేశాన్ని 'తెలింగాణ' అని పిల్చేవారు.

మన కాలపు ఆంధ్రదేశ విస్తీర్ణాన్ని నిర్ణయించటం అంత తేలికయిన విషయమేమీ కాదు. అశోకుని శాసనాలు ఆంధ్రులను గూర్చీ, కళింగదేశాన్ని గూర్చీ చెప్తాయి; ఆపైన ఖారవేలుని పరిపాలనలో కళింగ ప్రధానశక్తిగా ఎదిగింది; కనుక మన అధ్యయనపు ఆంధ్రదేశం ఉత్తరాన కళింగతో పరిమితమయింది. టాలెమీ 'మైసోలియా', పెరిప్లస్ చెప్పిన 'మసాలియా' ఆంధ్రదేశాన్ని గురించి ప్రస్తావిస్తుంది కనుక, 'మసాలియా'